క్లుప్తంగా

పెద్దఅడిశర్లపల్లి ఎంపీడీఓగా దేవికా


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీఓ దేవికా

పెద్దఅడిశర్లపల్లి: పెద్దఅడిశర్లపల్లి ఎంపీడీఓగా అజ్మీరా దేవికా గురువారం బాధ్యతలు స్వీకరించారు. వేములపల్లిలో పనిచేస్తున్న ఆమె పెద్దఅడిశర్లపల్లికి బదిలీపై వచ్చారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం


పాండురంగారెడ్డిని సన్మానిస్తున్న జగ్రాంతండా వాసులు

పెద్దవూర: మండలంలోని గేమ్యానాయక్‌తండా పంచాయతీ పరిధిలోని జగ్రాంతండాలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్, మహాలక్ష్మి అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గురువారం రూ.50వేల విరాళాన్ని అందించారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్ నరేష్‌నాయక్, నాగేండ్ల కృష్ణారెడ్డి, మోతీలాల్, సక్రియా, లోకేష్, రమేష్, లక్ష్మణ్, శివానందరెడ్డి, కోటయ్య, వెంకటేశ్వర్లు, కేవీటీ తదితరులు పాల్గొన్నారు.

డీజే బాక్సులు సీజ్


పోలీసులు సీజ్ చేసిన డీజే బాక్సులు

నాగార్జునసాగర్: దుర్గాదేవి అమ్మవారి శోభయాత్రలో అనుమతి లేకుండా పెట్టిన మూడు డీజే బాక్స్‌లను సీజ్‌చేసి ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు విజయపురిటౌన్ ఎస్‌ఐ సంపత్‌గౌడ్ తెలిపారు. బుధవారం రాత్రి నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీలో కెనాల్స్, కొండమీద, జెండాచెట్టు ప్రాంతాల్లో దుర్గాదేవి అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. డీజేలు పెట్టడంతో పలువురు పోలీసులకు పిర్యాదు చేశారు. ఈమేరకు కేసునమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

హాలియా: మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన చింతకాయల శ్రీనివాస్ తండ్రి, 4వ వార్డుకు చెందిన చీదళ్ల లింగయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారిలో మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కూరాకుల అంతయ్య, యూత్ అధ్యక్షుడు సైదాచారి, నాయకులు తదితరులున్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం

కొండమల్లేపల్లి: కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని ఆ పార్టీ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముఢావత్ మంగ్యానాయక్‌లు అన్నారు. గురువారం మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలకు చరమగీతం పాడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అబ్బనబోయిన యాదయ్య, అబ్బనబోయిన శ్రీను, రమావత్ సేవా నాయక్, పసుపులేటి శివ, కుంచాల నాగేంద్ర, పంగ శివ, శంకర్, పెద్దిరాజు, చేపూరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు


పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని బీఆర్‌ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. మాడ్గులపల్లి మండలంలోని ఇసుకబావిగూడెం గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి క్యాంప్ కార్యాలయంలో నల్లమోతు సిద్ధార్థ పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాడ్గులపల్లి మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, భిక్షంగౌడ్, సుందర్, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలో ఎంతో అభివృద్ధి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు


ఆలగడపలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో గడిచిన పదేళ్లలో మిర్యాలగూడ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి సాధించిందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని ఆలగడప, జాలుబాయితండా, రాయినిపాలెం, ముల్కలకాల్వ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభివృద్ధికి, సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. ఆలగడప, జాలుబాయితండా, రాయినిపాలెం, ముల్కలకాల్వ గ్రామాల అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు చెప్పారు. మరోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. తనను మూడోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, నాయకులు వెలిశెట్టి రామకృష్ణ, చలికంటి యాదగిరి, మట్టపల్లి సైదులుయాదవ్, మట్టపల్లి నాగలక్ష్మి, వెలిశెట్టి వీరవేణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నిరసన సెగ..

ప్రచార యాత్రలో భాగంగా మిర్యాలగూడ మండలంలోని ఆలగడప, జాలుబాయితండా తదితర గ్రామాల్లో ఎమ్మెల్యేకు గ్రామస్తుల నుంచి నిరసన తెగ తగిలింది. ప్రభుత్వ పథకాలు బీఆర్‌ఎస్ కార్యకర్తలకు ఇచ్చారు తప్ప అర్హులకు ఇవ్వలేదని గ్రామస్తుల పేర్కొనడంతో ఎమ్మెల్యే అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజలు భక్తిమార్గంలో పయనించాలి

ప్రజలు భక్తి మార్గంలో పయనించాలని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌లో గల శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ నాగలక్ష్మి దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, కర్నె గోవిందరెడ్డి, మన్నెం లింగారెడ్డి, బల్లెం అయోధ్య, సైదిరెడ్డి, అశోక్, రమేష్, ఖాదర్, వహీద్ ఉన్నారు.

గడప గడపకూ బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్


ఎర్రగుంటతండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పెద్దఅడిశర్లపల్లి: దేవరకొండ నియోజకవర్గంలోని గడపగడపకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని పెద్దగట్టు, నంభాపురం, పెద్దగుమ్మడం, చింతల్‌తండా, నక్కలపెంటతండా, పుట్టంగండి, వద్దిపట్ల, పడమటితండా, మల్లాపురం, ఎర్రగుంటతండా, అజ్మాపురం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకేబీఆర్, పెద్దగట్టు లిఫ్టులతో ఉమ్మడి పెద్దఅడిశర్లపల్లి మండలం సస్యశ్యామలం అవుతుందన్నారు. కేసీఆర్ బీమా ద్వారా 93 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. దేవరకొండ ఖిల్లాపై బీఆర్‌ఎస్ జెండా ఎగరటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ బిల్యానాయక్, ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వల్లపురెడ్డి, ఏడుకొండల్‌యాదవ్, ముత్యంరావు, చందూనాయక్, నరేందర్ నాయక్, పరమేష్‌యాదవ్, సతీష్, నగేష్, కిషన్, స్వామి, శ్రీను తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం

- సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్


బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా: బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గుర్రంపోడు మండలంలోని శాకాజీపురం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు గురువారం హాలియా పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన నూతన మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గిరి సతీష్, నాయకులు పాలగొని బుచ్చయ్య, ఇస్తారి, జనార్దన్ ఉన్నారు.

సొంతగూటికి చేరిన మాజీ ఎంపీపీ..

తిరుమలగిరి మాజీ ఎంపీపీ అనుముల ఏడుకొండలు కొద్ది రోజుల క్రితం బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. మళ్లీ ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో ఆయన బీఆర్‌ఎస్ కండువా కప్పుకున్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ చెన్నయ్య

మిర్యాలగూడ: అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిబంధనలు విధిగా పాటించాలని ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోటీచేసే అభ్యర్థులు నామినేషన్‌లో జతపరచాల్సిన డాక్యుమెంట్ల వివరాలు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 23 అంశాలతో కూడిన నియమ నిబంధనల పత్రాలను ఆయన రాజకీయ పార్టీ నాయకులకు అందజేశారు. అభ్యర్థులు ప్రచార సమయంలో ప్రలోభాలకు గురిచేస్తే 08689295001 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. అదేవిధంగా సీవిజిల్ యాప్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయొచ్చని పేర్కొన్నారు. సమావేశంలో ఆయా మండలాల తహసీల్దార్లు, రాజకీయ నాయకులు తిరునగరు భార్గవ్, నల్లమోతు సిద్దార్థ, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, ఉదయ్‌భాస్కర్, సైదిరెడ్డి, సలీం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక


కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జైవీర్‌రెడ్డి

పెద్దవూర: మండలంలోని తుంగతుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని తుంగతుర్తి, రామన్నగూడెం గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్, బీజేపీ నుంచి గురువారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి అంతా తన తండ్రి, మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి హయాంలోనే జరిగిందని, ఇంకా మిగిలిపోయిన పనులను పూర్తి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గుంటుక సైదిరెడ్డి, జూపెల్లి మల్లయ్య, శంకర్, మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి


పీఓ, ఏపీఓలతో మాట్లాడుతున్న ఆర్‌ఓ శ్రీనివాస్

నిడమనూరు: పోలింగ్ కేంద్రాల్లో పీఓలు, ఏపీఓలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీనివాస్ సూచించారు. సాగర్ అసెంబ్లీ ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్ ఆఫీసర్(పీఓ), సహాయ పోలింగ్ ఆఫీసర్(ఏపీఓ)లకు గురువారం నిడమనూరులో శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, పీఓలు, ఏపీఓలు పాల్గొన్నారు.

శిక్షణా కేంద్రంలో సౌకర్యాల పరిశీలన

నిడమనూరు: సాగర్ అసెంబ్లీ ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్ ఆఫీసర్(పీఓ), సహాయ పోలింగ్ ఆఫీసర్ (ఏపీఓ)లకు నిడమనూరులో శుక్ర, శనివారాల్లో శిక్షణా శిబిరం నిర్వహించనున్నారు. ఈసందర్భంగా శిక్షణా కేంద్రంలో సౌకర్యాలను నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. శిక్షణ కోసం వచ్చే పోలింగ్ ఆఫీసర్లు, సహాయ పోలింగ్ ఆఫీసర్లకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ కృష్ణయ్య ఉన్నారు.

నందికొండలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నాగార్జునసాగర్: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ నందికొండ పైలాన్‌కాలనీలో గురువారం ఆపార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఓర్సు నర్సింహారావు, దేరంగుల కృష్ణ, వెంకటేశ్వర్లు, రమణమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి నిరోధకులకు బుద్ధి చెప్పాలి


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి

పెద్దవూర: నియోజకవర్గ అభివృద్ధి నిరోధకులకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దవూర మండల కేంద్రంలోని బీజేపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పెద్దవూర మండల బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిస్తే ప్రపంచ పర్యాటక ప్రాంతమైన నాగార్జునసాగర్ సమగ్రాభివృద్ధికి కావాలిసిన కేంద్ర నిధులను తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. ప్రతి కార్యకర్త బీజేపీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంకణాల నివేదితారెడ్డి, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబ, జిల్లా అధ్యక్షుడు పాషా, బీజేపీ మండల అధ్యక్షుడు ఏరుకొండ నర్సింహ, ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు పెద్దయ్య, రమావత్ శంకర్ నాయక్, ఏరుకొండ పద్మ, దేవ్‌సింగ్, రవి తదితరులు పాల్గొన్నారు.

నందికొండలో గడప గడపకు బీజేపీ

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీలోని పైలాన్‌కాలనీలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి కార్యకర్తలతో కలిసి గురువారం గడప గడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు కంచర్ల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు గణేష్‌తండారాజు, విజయ్, మదన్, కొమ్ము ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నివేదితారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కంకణాల నివేదితారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బోయగూడెం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఆమె గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీజేపీతోనే అవినీతి రహిత పాలన సాధ్యమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన బీఆర్‌ఎస్‌కు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. గ్రామాల అభివృద్ధికి వస్తున్న నిధులన్నీ కేంద్ర ప్రభుత్వానివేనన్నారు. సాగర్‌ను యాభై ఏళ్లు పాలించిన కాంగ్రెస్, పదేళ్లు పాలించిన బీఆర్‌ఎస్‌లు ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ నగేష్, నాయకులు రాజేష్, మణి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి


చిరుమర్తిలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తున్న డీపీఎం రామలింగయ్య, ఏపీ సైదానాయక్

మాడుగులపల్లి: కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తేవాలని డీపీఎం రామలింగయ్య సూచించారు. మాడుగులపల్లి మండలంలోని ఆగామోత్కూర్, చిరుమర్తి, పాములపాడు, గుర్రప్పగూడెం గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం రవాణా సకాలంలో జరిగేందుకు రైతులు సహకరించాలని కోరారు. డ్రైవర్లు ధాన్యం బస్తాలు తరలించేందుకు డబ్బులు డిమాండ్ చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఏ- గ్రేడ్ ధాన్యానికి ప్రభుత్వం రూ. 2,203 మద్దతు ధర చెల్లిస్తుందని గుర్తు చేశారు. ఏపీ సైదానాయక్, ఏపీఎం నిజామొద్దీన్, సీసీ నాగయ్య, ఏఈఓ లావణ్య, ఐకేపీ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి

త్రిపురారం: మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి త్రిపురారం మండల బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం పెద్దవూరలో నిర్వహించిన బూత్ లెవల్ కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీదర్‌రెడ్డి ఆయనకు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్, చన్నమనేని రాములు, నాగార్జునసాగర్ నియోజక వర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంకణాల నివేదితరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు తధితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు

వేములపల్లి: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామ శివారులో నార్కట్‌పల్లి–అద్దంకి రహదారిపై గురువారం జరిగింది. వివరాలు.. వేములపల్లి మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన నిమ్మల రాంబాబు శెట్టిపాలెం క్రాస్ రోడ్డు వద్ద నార్కట్‌పల్లి–అద్దంకి రహదారి దాటుతుండగా మిర్యాలగూడ నుంచి నల్లగొండ వైపు వెళ్తున్న ఆటో వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాంబాబు తలకు తీవ్రగాయమై రోడ్డుపై పడిపోగా స్థానికులు గమనించి 108 వాహనంలో మిర్యాలగూడకు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అతడిని కుటుంబ సభ్యులు నల్లగొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

డిండిలో ఫ్లాగ్ మార్చ్

డిండి: డిండి మండల కేంద్రంలోని పలు వార్డుల్లో ఇండో టిబిటన్ బార్డర్ పోలీస్ కమాండర్లు గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతల పరిరక్షణకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఎస్‌ఐ సైదులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి


మిర్యాలగూడలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మిర్యాలగూడ: సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం పట్ల గురువారం మిర్యాలగూడలో బీఆర్‌ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సాకుతో రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని కుట్రలు చేయడం దారుణమన్నారు. ఆ పార్టీ నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారని, వారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ

అడవిదేవులపల్లి: రైతుబంధును నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గురువారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలో దహనం చేశారు. సీఎం కేసీఆర్ రైతులకు 24గంటల కరెంట్ సరఫరా, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి రైతే రాజు అనే స్థాయికి తీసుకొచ్చారన్నారు. ఎవరెన్ని కబుర్లు చెప్పినా.. కేసీఆర్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని, తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అడవిదేవులపల్లి ఎంపీపీ దనావత్ బాలాజీనాయక్, మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొత్త మల్రెడ్డి, నాయకులు కుర్ర శ్రీను, ఏఎంసీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు బాలు, కొండలు, పకీరా, రమావత్ బాలు, కో ఆప్షన్ సభ్యులు బాబ్‌జాన్, సీతారామయ్య పాల్గొన్నారు.


అడవిదేవులపల్లిలో..

రేవంత్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం

మాడుగులపల్లి: ఎన్నికల సమయంలో రైతుబంధు ఇవ్వొదంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ మాడుగులపల్లి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, పీసీసీ మాజీ చీఫ్, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య కాంగ్రెస్ పార్టీ తీరును దుయ్యబట్టారు. రైతుబంధు పథకం కొత్తది కాదని, రైతులకు పెట్టుబడి సాయం అందకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రైతులపై కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ చూపుతోందని, ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, ఎంపీటీసీ శ్రవణ్, వేములపల్లి పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్, సర్పంచులు గోవిందరెడ్డి, ఇంద్రారెడ్డి, నాయకులు రాజు, గంగాధర్, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

దూషించిన కేసులో ఇద్దరికి జరిమానా

నిడమనూరు: ఇసుక తరలింపు విషయంలో వ్యక్తిని దూషించిన కేసులో నిడమనూరు కోర్టు ఇద్దరికి జరిమానా విధించింది. 2018 ఆగస్టు 30న అనుముల మండలం శ్రీనాథపురం గ్రామానికి చెందిన బొమ్మనబోయిన రాజు, అతడి సోదరుడు సురేష్‌లు ఇసుక తరలింపుపై తమపైనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తావా అని గ్రామానికి చెందిన బొమ్మనబోయిన మధు ఇంటికి వెళ్లి దూషించి కొట్టారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు రాజు, సురేష్‌పై అప్పటి ఎస్‌ఐ సురేష్ కేసు నమోదు చేశారు. ఈ కేసు గురువారం విచారణకు రాగా రాజు, సురేష్‌లకు రూ.1000 చొప్పున జరిమానా విధిస్తూ నిడమనూరు కోర్టు జడ్జి స్వప్న తీర్పు వెలువరించారు. జరిమానా చెల్లించని పక్షంలో నెల రోజులు జైలు శిక్ష అమలు చేయాలని జడ్జి తీర్పు చెప్పినట్లు కోర్టు లైజన్ ఆఫీసర్ అలీ అహ్మద్ తెలిపారు.

కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా అబ్దుల్ సలీం

మిర్యాలగూడ: కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ సలీం నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా సోహెల్, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ చేతుల మీదుగా గురువారం మిర్యాలగూడలో అబ్దుల్ సలీం నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ సలీం మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన శంకర్‌నాయక్, టీపీసీసీ సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

స్కూటీని ఢీకొన్న కారు.. ఒకరు మృతి

మిర్యాలగూడ అర్బన్: స్కూటీపై వెళ్తున్న వ్యక్తిని కారు ఢీకొట్టడంతో మృతిచెందాడు. ఈ ఘటన మిర్యాలగూడ పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. వన్ టౌన్ సీఐ రాఘవేందర్ వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లాకు చెందిన బాదుల్లా(36) మిర్యాలగూడలో గ్లోబల్ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ నిర్వహిస్తున్నాడు. గురువారం ఉదయం బాదుల్లా మిర్యాలగూడ పట్టణం నుంచి స్కూటీపై నార్కట్‌పల్లి–అద్దంకి బైపాస్ రోడ్డు మీదుగా గూడూరు వైపునకు వెళ్తుండగా అదే రోడ్డు గుండా వెనుక నుంచి ఓ కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో బాదుల్లా అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా మృతుడికి భార్య కమలాబాయి, ఇద్దరు సంతానం ఉన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

దుర్గామాత శోభాయాత్ర


కోలాటం వేస్తున్న మహిళలు

దేవరకొండ: దేవరకొండలోని బీఎస్‌ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి ఉత్సవ కమిటీ నిర్వాహకులు గురువారం శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.

అనుమతులు లేకుండా అటవీ ప్రాంతంలో ప్రవేశించొద్దు

చందంపేట: అటవీ శాఖ అనుమతి లేకుండా నల్లమల అటవీ ప్రాంతంలో ప్రవేశించరాదని ఎఫ్‌డీఓ సర్వేశ్వర్ అన్నారు. గురువారం చందంపేట మండలంలోని చిత్రియాల అటవీ ప్రాంతంలోని పాలపేడ సమీపంలో హరితహారం మొక్కలు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వన్య ప్రాణుల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని, సాసర్ పిట్స్ ద్వారా వన్య ప్రాణులకు నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. తెలిపారు. ఆయన వెంట ఎఫ్‌ఆర్‌ఓ సాయిప్రకాశ్, సెక్షన్ ఆఫీసర్ శ్రీదేవి, బీట్ ఆఫీసర్లు ఉన్నారు.